నలుగురు పంచాయతీ కార్యదర్శుల బదిలీ

సిర్పూర్(టీ), ఫిబ్రవరి 10 : మండలంలోని నలుగురు పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేస్తూ కలెక్టర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని వేంపల్లి, నవేగాం, హడ్కులీ, ఇటుకలపాడు గ్రామ కార్యదర్శులను బదిలీ చేశారు. వేంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి బి తేజశ్వినిని నవేగాం గ్రామానికి, నవేగాం గ్రామ పంచాయతీ కార్యదర్శి టి హరీశ్‌ను హుడ్కులీ గ్రామ పంచాయతీకి, హుడ్కులీ గ్రామ పంచాయతీ కార్యదర్శి దిలిప్ సర్కార్‌ను ఇటుకలపాడు గ్రామ పంచాయతీకి, ఇటుకలపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌ను వేంపల్లి జపీకి బదిలీ చేశారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం వద్దు

పెంచికల్‌పేట్, ఫిబ్రవరి 10: పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రధాన వీధులల్లో పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ప్రత్యేకాధికారి ఎంపీడీవో రమేశ్ సిబ్బందిని హెచ్చరించారు. శనివారం మండలంలోని ఎల్లూరు, ఎల్కపల్లి, అగర్‌గూడ గ్రామ పంచాయతీలను మాజీ సర్పంచ్‌లతో కలిసి పరిశీలించారు. మండల కోఆప్షన్ సాజిత్, మాజీ సర్పంచ్ రాజన్న, నాయకులు సత్యనారాయణ, సెక్రటరీ చంద్రయ్య, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

అనాథలకు చేయూత

కౌటాల, ఫిబ్రవరి 10: మండలంలోని బోదంపల్లి గ్రామానికి చెందిన రామిల్ల లక్ష్మి, శ్యామలలు తల్లిదండ్రులు లేక అనాథలుగా మారడంతో ఎస్ ఆర్ఎస్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్, యూత్‌సభ్యులు, ఎస్ఐ మధుకర్‌లు శనివారం ఆ కుటుంబానికి రూ.3,500లు,నిత్యావసర సరుకులు అందించారు. వెంకటేశ్, యూత్ సభ్యులు పురుషోత్తం, విలాస్, పుండలిక్, విజయ్, తిరుపతి ఉన్నారు.

'పది'లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

- ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు
- విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా గ్రూపులుగా విభజన
- సందేహాల నివృత్తిపై ఉపాధ్యాయుల ప్రత్యేక శ్రద్ధ

పెంచికల్‌పేట్, ఫిబ్రవరి 10 : ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా అధికారులు సూచించిన విధంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు పకడ్బందీగా ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా గ్రూపులుగా విభజించి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. సాధారణ తరగతులతోపాటు ఉదయం 8.30 నుంచి 9.30 సాయంత్రం 4.30 నుంచి 5.30 వరకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఇప్పటికే గత నెలలో అన్ని సబ్జెక్టుల్లో సిలబస్ పూర్తి చేసి రివిజన్ ప్రారంభించారు. మండలంలో రెండు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక కస్తూర్బా విద్యాలయం, రెండు ఆశ్రమోన్నత పాఠశాలలు ఉన్నాయి. పెంచికల్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు బాలురు 22, బాలికలు 35 మొత్తం 57, చెడ్వాయి పాఠశాలలో బాలురు 11, బాలికలు 15 మొత్తం 26, కస్తూర్బా విద్యాలయంలో బాలికలు 32, ఎల్లూరు ఆశ్రమోన్నత పాఠశాలలో బాలురు16 మంది, కమ్మర్‌గాం ఆశ్రమోన్నత పాఠశాలలో బాలురు12 మంది ఉన్నారు. మండల వ్యాప్తంగా మొత్తం ఐదు పాఠశాలల్లో బాలురు 61 మంది, బాలికలు 82 మంది మొత్తం 143 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్ష రాయనున్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో 100 రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఎంఈవో రమేశ్‌బాబు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా విద్యాలయంలో రోజువారీగా సైకిల్ టెస్టులను నిర్వహిస్తున్నారు. ఒక సబ్జెక్టుల్లో సిలబస్ పూర్తి చేసి రివిజన్ ప్రారంభించి ఐదు సైకిల్ టెస్ట్స్, ఒక గ్రాండ్ టెస్ట్ సబ్జెక్టు వారీగా నిర్వహిస్తున్నారు. ఇలా అన్ని సబ్జెక్టులోని అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆశ్రమోన్నత పాఠశాలలో మిషన్ లక్ష్య వందశాతం ఉత్తీర్ణత ప్రోగ్రామ్ని ఉన్నతాధికారుల ఆదేశాలతో నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఏడు స్లిప్ టెస్ట్, ఒక గ్రాండ్ టెస్ట్ పూర్తి చేశారు.ప్రతి పరీక్ష రాసే ముందు సాయంత్రం పాఠ్యాంశాలకు సంబంధించి ఐదు సైకిల్ టెస్ట్స్, ఒక గ్రాండ్ టెస్ట్ సబ్జెక్టు వారీగా నిర్వహిస్తున్నారు. ఇలా అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆశ్రమోన్నత పాఠశాలలో మిషన్ లక్ష్య వందశాతం ఉత్తీర్ణత ప్రోగ్రామ్ని ఉన్నతాధికారుల ఆదేశాలతో నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఏడు స్లిప్ టెస్ట్, ఒక గ్రాండ్ టెస్ట్ పూర్తి చేశారు.ప్రతి పరీక్ష రాసే ముందు సాయంత్రం ప్రత్యేక తరగతుల్లో చదివిపించి ఉదయం పరీక్ష నిర్వహిస్తున్నారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు సందేహాలు ఉంటే ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి నివృత్తి చేస్తున్నారు. అన్ని సబ్జెక్టుల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్నారు. ఇప్పటివరకు విద్యార్థులు మంచి మార్కులు సాధిస్తున్నారని వార్షిక పరీక్షల్లో సైతం 100శాతం రిజల్ట్ తీసుకొస్తారని ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పెంచికల్ పేట్‌లో సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న టీచర్ సుజాత

10/10 జీపీఏ సాధిస్తా

పదో తరగతి వార్షిక పరీక్షల్లో 10/10 జీపీఏ సాధించడమే లక్ష్యంగా చదువుతున్నా. మా ఉపాధ్యాయులు సాధారణ తరగతులతోపాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఇంట్లో ఉదయం 4 నుంచి 6 గంటల వరకు, మళ్లీ సాయంత్రం 8 నుంచి 10 గంటల వరకు చదువుతున్నా. ఇప్పటివరకు అన్ని సబ్జెక్టుల్లో ముందంజలో ఉన్నా. తప్పకుండా 10/10 సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తా.

- తోట సాహితి, పదోతరగతి విద్యార్థి ,పెంచికల్ పేట్

ఐపీఎస్ కావడమే నా లక్ష్యం

పదోతరగతి వార్షిక పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించి ఇంటర్, డిగ్రీ మ్యాథ్స్‌తో పూర్తి చేసి సివిల్స్‌లో మంచి ర్యాంకు సాధించి భవిష్యత్‌లో ఐపీఎస్ అవుతా. చిన్నప్పటి నుంచే ఉపాధ్యాయుల సహకారంతో సబ్జెక్టుల వారీగా మంచి మెళకువలు నేర్చుకుంటున్నా. మాథ్స్, తెలుగు నాకు చాలా ఇష్టమైన సబ్జెక్టులు. భవిష్యత్తులో ఉన్నత స్థానం చేరుకునేందుకు బాగా కష్టపడి చదువుతున్నా.

-కుడే విష్ణు, పదోతరగతి విద్యార్థి, పెంచికల్ పేట్

ప్రణాళిక ప్రకారం విద్యార్థులను సిద్ధం చేస్తున్నాం

పదోతరగతి విద్యార్థులకు పక్కా ప్రణాళికబద్ధంగా వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నాం. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం. 100శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.

-విజయనిర్మల ,హెచ్ఎం, పెంచికల్ పేట్

విద్యా సామర్థ్యాలను పెంపొందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీడీ రమాదేవి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఫిబ్రవరి 10: విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పెంపొందించడానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని గిరిజన సంక్షేమ శాఖ డీడీ రమాదేవి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆదర్శ క్రీడా పాఠశాలలో ఆసిఫాబాద్, వాంకిడి, మోవాడ్ స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశంలోపాల్గొని మాట్లాడారు. విద్యార్థులలో ఇంగ్లిష్ సామర్థ్యాల పెంపునకు అమలు చేస్తున్న 100 రోజుల కార్యక్రమాన్ని తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటించి గిరిజన విద్యను బలోపేతం చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఎస్ఎంవో ఉద్ధవ్, ఏటిడబ్ల్యు క్షేత్రయ్య, జిల్లా క్రీడల అధికారి బండ మీనా రెడ్డి, జీసీడిఓ శాకుంతల, డిఆర్పి వామన్ రావు, సోషల్ వర్కర్ నాగేం ద్ర బాబు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయు లు తిరుపతి,శ్రీనివాస్, కృష్ణ రావు, ఎస్‌సీఆర్పి లు రాజేశ్వర్, అనంతి, రవీందర్ ఉన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతం

పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఎస్ ప్రమిల

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 10 2024-25 విద్యా సంవత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయం 9వ, 11వ తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీ కోసం శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని నవోదయ ప్రిన్సిపాల్ చక్రపాణి తెలిపారు. 9వ తరగతిలో 1,017 విద్యార్థులకు గాను 735 మంది పరీక్షకు హాజరు కాగా 282 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 72శాతం మంది విద్యార్థులు పరీక్ష రాశారు. అదేవిధంగా 11వ తరగతిలో ప్రవేశం కోసం 1,529 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 1,195 మంది విద్యార్థులు హాజరయ్యారు. 334 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. 78 శాతం విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. పరీక్ష కేంద్రాలను జిల్లా ఇన్‌చార్జి డీఈవో ఉదయబాబు, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ అధికారులు పర్యవేక్షించారు. ఏఎస్ ఏలు ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌గా వ్యవహరించినట్లు ఆయన తెలిపారు.

నిజ జీవితంలో సైన్స్ పాత్ర కీలకమైనది

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఫిబ్రవరి 10 : నిజ జీవితంలో సైన్స్ పాత్ర ఎంతో కీలకమైనదని ఇన్‌చార్జి డీఈవో ఉదయ్‌బాబు అన్నారు . శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో టీఎస్‌సీవోఎస్‌టి (తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ) జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28న నిర్వహించే జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సుస్థిరమైన అభివృద్ధిలో సైన్స్ పాత్ర అనే అంశంపై జిల్లా స్థాయి సైన్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 12 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైయ్యారని, వారికి సర్టిఫికెట్స్ అందజేసినట్లు తెలిపారు. జిల్లా స్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబర్చి వారు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించే జాతీయ సైన్స్ దినోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కటుకం మధుకర్, గుర్రాల వెంకటేశ్వర్లు, దేవరాజులు జయ, సుభాష్, అబిద్‌అలి, గౌరీ, సాగర్ తదితరులు ఉన్నారు.

గెలుపొందిన విద్యార్థులతో ఇన్‌చార్జి డీఈవో ఉదయ్‌బాబు

ఉచిత విద్యుత్‌కు సహకరించండి

వాంకిడి, ఫిబ్రవరి 10 : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గృహజ్యోతి పథకానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏఈ శ్రీకాంత్ కోరారు. శనివారం మం డల కేంద్రంలోని రాంనగర్‌లో వివరాల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ సిబ్బంది బిల్లులు ఇచ్చే క్రమంలో వినియోగదారుల ఆధార్, రేషన్ కార్డు, మోబైల్ నంబర్‌తో పాటు ప్రజాపాలన రసీదు నంబర్‌ను ఇచ్చి సహకరించాలన్నారు. యజమానులు ఇంటి వద్ద లేకపోతే మీటర్ వద్ద వివరాలు ఉంచాలని ఆయన సూ చించారు. కార్యక్రమంలో లైన్‌మన్, మీటర్ రీడర్ సిబ్బంది వినియోగదారులు ఉన్నారు.

9గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి

రెబ్బెన, ఫిబ్రవరి 10 : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో ఆదివారం ఐదో తరగతిలో ప్రవేశం కోసం నిర్వహించే అర్హత పరీక్ష కు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 9గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ప్రిన్సిపాల్ జ్యోతి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష జరుగుతుందని, పరీక్ష కేంద్రానికి సమయానికి చేరుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం 7995010577 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలి

రెబ్బెన, ఫిబ్రవరి 10: సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సమయం వృథా చేయకుండా యంత్రాలను సద్వినియోగం చేసుకో వాలని తద్వారా సంస్థ అభివృద్ధి సాధి స్తుందని బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్ స్పష్టం చేశారు. బెల్లంపల్లి ఏరియాలోని ఖైర్‌గూడ ఓసీపీలో శనివారం మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ అధికారుల సమావేశం నిర్వ హించగా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. ఉద్యోగులు తన సంస్థ అనుకుని విధులు నిర్వహిస్తే సింగరేణి సంస్థకు, ఉద్యో గులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, రవా ణా, యంత్రాల పనితీరు, ఉద్యోగుల పనితీరు గణాంకాలను వివరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్వోటు జీఎం ఉమాకాంత్, ఖైర్ గూడ ఓసీపీ ప్రాజెక్టు అధికారి సత్య నారాయణ, ఏజీఎం తిరుమల్‌రావు, డీజీఎం (ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహారా, పర్సనల్ మేనేజర్ తిరుపతి పలువురు ఉన్నారు.

మాట్లాడుతున్న ఏరియా జీఎం రవిప్రసాద్

తహసీల్దారుల బదిలీ

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఫిబ్రవరి 10: జిల్లాలోని పలువురు తహసీల్దార్లను బదిలీ చేస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆసిఫాబాద్ మండలంలో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న రమేశ్‌ను మంచిర్యాల జిల్లాకు, వాంకిడి తహసీల్దార్ రహముద్దీన్‌ను కామారెడ్డి జిల్లాకు, కెరమెరి తహసీల్దార్ జమీర్‌ను జగిత్యాలకు, రెబ్బెన తహసీల్దార్ సమీర్‌ను సిద్దిపేటకు, సిర్పూర్(యూ) తహసీల్దార్ రమేశ్‌ను మంచిర్యాలకు, కౌటల తహసీల్దార్ శ్రీపాల్‌ను హనుమకొండకు, తిర్యాణి తహసీల్దార్ ప్రహ్లాద్‌ను జయశంకర్ భూపాలపల్లికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

జీవన నైపుణ్యాలపై శిక్షణ

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఫిబ్రవరి 10 : స్థానిక గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) కోకోకొలా కంపెనీ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్యాంపస్ టూ కార్పొరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనర్ అబ్దుల్ ముఖిత్ జీవన నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ శారద మాట్లాడుతూ, శిక్షణ ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

జిల్లా సదస్సును విజయవంతం చేయాలి

కౌటాల, ఫిబ్రవరి 10: టీఎస్ యూటీఎఫ్ జిల్లా సదస్సును విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి దుర్గయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల అధ్యక్షులు సఫల్, ప్రశాంత్, మహేందర్, గౌరవ్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ పృథ్వీ, రాజన్న, పరమేశ్వర్, సంతోష్, ఆరీఫ్, నవీన్, ప్రశాంత్ తదితరులున్నారు.

అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 10 మండలంలోని చారిగాం సమీపంలోని గుట్టల మట్టిని అక్రమంగా కొంతమంది తవ్వకాలు జరిపి మట్టిని తరలిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జాడి దీపక్ శనివారం తహసీల్దార్ కిరణ్‌కుమార్‌కు వినతిప్రతం అందజేశారు. విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు.

పోగొట్టుకున్న పర్సు అప్పగింత

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 10 మండలంలోని బీబ్రా గ్రామానికి చెందిన దాసరి ఉదయ్ కిరణ్ శుక్రవారం రాత్రి పర్సును కాగజ్‌నగర్‌లో పోగొట్టుకున్నాడు. పట్టణంలోని లారీ చౌరస్తా వద్ద పాన్‌షాప్ నిర్వహిస్తున్న కోట దాస్‌కు తన షాపు ఎదుట రోడ్డుపై పర్సు పడి ఉండగా దాస్ తీసుకొని తెరిచి చూడగా అందులో రూ.11 వేల నగదు, ఆధార్, క్రెడిట్, ఐడీ కార్డులు ఉండడంతో వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సీఐ శంకరయ్యకు అందజేశారు. శనివారం ఎస్‌హెచ్‌వో శంకరయ్య, ఎస్ఐ అంజయ్యల సమక్షంలో బాధితుడు దాసరి ఉదయ్‌కిరణ్‌కు పర్సును కోట దాస్ అప్పగించారు. నిజాయతీని చాటుకున్న దాస్‌ను సీఐ, ఎస్ఐతో పాటు పలువురు అభినందించారు.

పేకాట స్థావరంపై దాడి

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 10: ఎస్పీ సురేశ్ కుమార్ ఆదేశాలతో చింతలమానేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కర్జెల్లి శివారులో పేకాడుతున్నారనే పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి ఎనిమిది మందిని పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న రూ. 9,500 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ రాణాప్రతాప్ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ సందీప్ కుమార్, పోలీస్ సిబ్బంది రమేశ్, మధు, సంజీవ్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుంది

తిర్యాణి, ఫిబ్రవరి 10: విద్యార్థులు పుస్తక పఠనంతో విస్తృతమైన విజ్ఞానంతోపాటు శాస్త్రీయ ధృక్పథాన్ని పెంపొందించుకోవచ్చని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య, రూమ్‌టూ రీడ్ బ్లాక్ సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాసచారిలు సూచించారు. మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో రూమ్‌టూ రీడ్ బ్లాక్ సంస్థ ఆధ్వర్యంలో లిట్రసీ క్లౌడ్ వెబ్సైట్‌ను ఉపయోగించి శనివారం విద్యార్థులకు పఠనాకృత్యాలు నిర్వహించారు. లిట్రసీ క్లౌడ్ వెబ్సైట్‌ను లాగిన్ చేసుకుని ఇందు లో పిల్లలు తమకు నచ్చిన పుస్తకాన్ని చదువుకోవచ్చని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, అమరేందర్, నరేందర్, శ్రీధర్, నటరాజ్, మంజూల, హనీ సాబాను, దత్తమూర్తి విద్యార్థులు పాల్గొన్నారు.

పీవీకి భారతరత్న రావడంపై హర్షం

కాగజ్‌నగర్ ఎస్పీఎంకాలనీ, ఫిబ్రవరి 10: కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నను మాజీ ప్రధానిమంత్రి దివంగత పీవీ నరసింహారావుకు ప్రకటించడం హర్షణీయమని తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ మాట్లాడుతూ, మాజీ ప్రధాని, బహుభాషా కోవిదుడు, రాజకీయ చతురుడు, ఆర్థికవేత్త, మేధావి, తెలుగువాడైన పీవీ నరసింహారావుకు భారతరత్న పురస్కారం ప్రకటించడం భారతీయులకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు అత్యంత సంతోషాన్ని కలిగించిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పీ.నరసింహారావు, కార్యవర్గసభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

సమ్మె గోడప్రతులను విడుదల చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

తిర్యాణి, ఫిబ్రవరి 10: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక,కర్షక,ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో శనివారం సమ్మె గోడప్రతులను విడుదల చేసి మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్లు పూర్తి కావస్తున్నా కార్మికులకు, కర్షకులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలందరికీ తెలియపర్చాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సింగం మిగిళిగౌడ్, జిల్లా నాయకులు సత్త య్య, మండల కార్యదర్శి లచ్చాగౌడ్ పాల్గొన్నారు.

ఇటుకలపాడులో ఆడిట్ బృందం పర్యటన

ఇటుకలపాడు బీట్ పరిధిలోని అటవీ ప్రాంతంలో పర్యటిస్తున్న ఎన్‌టీసీఏ ఆడిట్ బృందం

సిర్పూర్(టీ), ఫిబ్రవరి 10 : సిర్పూర్(టీ) అటవీశాఖ రేంజ్ పరిధిలోని ఇటుకలపాడు బీట్ అటవీ ప్రాంతంలో శనివారం ఎన్‌టీసీఏ నేషనల్ సెక్యూరిటీ ఆడిట్ బృందం అధికారులు అలోక్ కుమార్(ఐఎఫ్ఎస్, రిటైర్డ్), యోగేశ్ (ఐఎఫ్ఎస్, రిటైర్డ్)ల బృందం పర్యటించారు. ఈ సందర్భంగా ఇటుకలపాడు అటవీ ప్రాంతంలోని ప్లాంటేషన్, మహరాష్ట్ర తాడోబా టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లోకి పులులు ప్రవేశించే ప్రదేశాలను పరిశీలించారు. అదేవిధంగా పులుల సంరక్షణ, వాటి ఎదుగుదల, రక్షణపై అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఇటుకలపాడు ప్లాంటేషన్‌ను చూసి అధికారులను అభినందించారు. వారి వెంట జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్, సిర్పూర్(టీ) అటవీశాఖ రేంజ్ అధికారి పూర్ణ చందర్‌రావు, డీఆర్‌వో అబ్దుల్ ముసావీర్, ఎఫ్ఎస్‌వో సద్దాం హుస్సేన్, బీట్ అధికారులు నరేశ్, షాహిద్‌లు పాల్గొన్నారు.

భయం వీడి పరీక్షలకు సిద్ధం కావాలి

అవగాహన కల్పిస్తున్న స్పీకర్ శ్రీనివాస్

హాజరైన విద్యార్థులు

కౌటాల, ఫిబ్రవరి 10: విద్యార్థులు పరీక్షల సమయంలో భయం వీడి సిద్ధం కావాలని విద్యానిపుణులు శ్రీనివాస్ చారి, వరుణ్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జగదాంబా ఫంక్షన్ హాలులో నిర్వహించిన ప్రేరణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా సిద్ధం కావాలని సూచించారు. ప్రతి విద్యార్థి సమయాన్ని వృథా చేయకుండా ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన జీవితాన్ని మలుపు తిప్పేది ఈ పరీక్షలేనన్నారు. విద్యార్థులు ఎలాంటి భయాలకు గురికాకుండా పరీక్షలను ధైర్యంగా రాయాలని సూ చించారు. ఎంఈవో సోమయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీపీఎం పోరాటంతోనే టెండర్ల పిలుపు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఫిబ్రవరి 10: సీపీఎం పోరాట ఫలితంగానే తునికాకు సేకరణ కోసం ప్రభుత్వం టెండర్లు పిలిచిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కుశాన్న రాజన్న పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో వ్యవసాయం తర్వాత ప్రధాన ఉపాధి వనరుగా తునికాకు సేకరణ ఉందని, అధికారులు అడవిలో పెద్దపులి సంచరిస్తుందని తునికాకు సేకరణ నిలిపివేశారన్నారు. ఇదే విషయమై పునరాలోచించాలని పలుమార్లు సీపీఎం దశలవారీగా చేసిన పోరాట ఫలితంగా జిల్లాలో కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో 13 యూనిట్లు (157 కళ్లాలు) ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలో రెండు యూనిట్ల (22 కళ్లాలు)కు సంబంధ